


## బీసీ స్టడి సర్కిల్ శాశ్వత భవన నిర్మాణానికి నిధులు : మంత్రి హరీష్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్ధిపేట జిల్లా కేంద్రంలో బీసీ స్టడి సర్కిల్ శాశ్వత భవన నిర్మాణానికి రూ.4 కోట్ల 15 లక్షల నిధులు మంజూరు వచ్చినట్లు రాష్ట్ర ఆర్థిఖ, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ సర్కారు హయాంలో పేద నిరుద్యోగ యువతి, యువకుల కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సిద్ధిపేటలో బీసీ, ఎస్సీ రెండు స్టడీ సర్కిలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతంలో పోటీ పరీక్షల శిక్షణ కోసం సదూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకునే వారని తెలిపారు. నేడు సిద్ధిపేటలోనే పేద విద్యార్థులకు బీసీ స్టడి సర్కిల్‌లో శిక్షణ ఇస్తూ భోజనం పెడుతూ స్టడీ మెటీరియల్ అందిస్తూ నిరుద్యోగ యువతి యువకుల్లో అత్మవిశ్వాసం నింపామన్నారు. కార్పోరేట్ స్థాయిలో స్టడీ సర్కిల్ నిర్మాణం చేపడుతామన్నారు. కాగా యువతి, యువకులు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా నిధులు మంజూరు చేయించిన మంత్రి హరీష్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపి అరవింద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ఈటల

**పాపన్నపేట,నవంబరు19,ప్రభాతవార్త**

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై తెరాస నాయకులు,కార్యకర్తలు శుక్రవారం రోజున చేసిన దాడిని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శనివారం రోజున భాగ్యనగరంలోని ఆయన నివసానికి వెళ్లి ఎంపి అరవిం ద్‌ను పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెరాస పిరికి పంద చర్యలకు పాల్పడుతుందని ఈ ప్రభుత్వంలో ప్రజాప్ర తినిధులకే భద్రత కరువైయిందన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఇంకో సారి ఇలాంటి దాడులకు పాల్పడితే తిరుగుబాటు చర్యలు చేపడతామని హెచ్చరించారు.



అరవింద్‌ను పరామర్శిస్తున్న ఈటల



రేషన్ బియ్యంను తరలిస్తున్న లారీని సీజ్ చేసిన పోలీసులు

## 105 క్వింటాళ్ల పిడియస్ బియ్యం పట్టివేత

**న్యాల్‌కల్, నవంబరు 19, ప్రభాతవార్త:** అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యం (పిడిఎస్)ను పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం ఉదయం మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ వినయ్ కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు... నమ్మదగిన సమాచారం మేరకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీరాం సురేశ్‌కుమార్ రేజింతల్ గ్రామ శివారులోని గుడికమాన్ వద్ద ఆగి ఉన్న వాహనాన్ని తనిఖీ చేయడం రేషన్ బియ్యం గుట్టు రట్టయిందన్నారు. లారీలో 230 సంచుల్లో 105 క్వింటాళ్ల బియ్యం ఉంచినట్లు గుర్తించి వాహనాన్ని సీజ్ చేసి కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలోని ఏఎంసి గోధాంలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. జహీరాబాద్‌కు చెందిన లారీ డ్రైవర్ గాండ్ల విజయ్‌కుమార్‌ను, డిసిఎం యజమాని మహమ్మద్ అక్రమ్, బియ్యం యజమాని మహమ్మద్ ఫరీద్, కమ్మరి విజయ్‌కుమార్‌లు జహీరాబాద్ పరిసరాల్లోని గ్రామాల్లోని ప్రజల నుంచి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి మహారాష్ట్రలోని నాంధేడ్‌కు తరలిస్తున్న క్రమంలో రెవిన్యూ శాఖ, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా బియ్యంను తరలిస్తున్న డిసిఎం డ్రైవర్, డిసిఎం యజమాని, బియ్యం యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు. బియ్యంను తరలిసుర్తన్న డిసిఎం (టిఎస్ 12యుడి6324)ను అదుపులోకి తీసుకున్నామన్నారు.

## కాసారంపల్లి గ్రామస్తులకు సాయం అందిస్తాం

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అనంతగిరి రిజర్వాయర్ అదనపు టీఎంసీ పనులలో భాగంగా బ్లాసింగ్, దుమ్ము, దూళితో ఇబ్బంది పడుతున్న చిన్నకోదూరు మండలం ఎల్లాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాసారంపల్లి గ్రామస్తులకు రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం పక్షన సహాయం చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం అనంతగిరి రిజర్వాయర్ అదనపు టిఎంసీ పనులలో భాగంగా బ్లాసింగ్, దుమ్ము, దూళితో ఇబ్బంది పడుతున్న కాసారంపల్లి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి అయన మాట్లాడారు. గ్రామస్తులకు సాయం చేయలన్న అలోచన మంత్రి హరీష్‌రావుకు ఉన్నదని అయన అదేశాల మేరకు తగు విధంగా బాధిత గ్రామస్తులకు ప్రభుత్వ పక్షన తగు సహాయం అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, టిఅర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, ఇరిగేషన్ అధికారులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం వార్షికోత్సవంలో ఎమ్మెల్యే సతీమణి

**జిన్నారం, నవంబరు 19, ప్రభాతవార్త:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మా అంభీ మహిళా సేవా సమితి 5వ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సతీ మణి గూడెం యాదమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని తోటి మహిలకు సహకారం అందచేశారు. మున్సిపాలిటీలో మహిళలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. సంఘం మహిళలతో కలిసి గూడెం యాదమ్మ జ్యోతి ప్రజ్వలన చేశారు. సంగం అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. సంఘంలోని 370 మంది మహిలకు గూడెం యాదమ్మ దుప్పట్లను పంపిణి చేశారు. కార్యక్రమానికి చేరుకున్న అతిథులకు సంఘం బాధ్యులు సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘం బాధ్యులు వి హన్మంత్‌రెడ్డి, వి నిహారిక, గోపాలమ్మ, రాధా, వి యాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వి వరప్రసాద్‌రెడ్డి, సందీప్, ప్రమీల, దుర్గావతిదేవి,సంగీత, అర్పిత, నరేందర్‌రెడ్డి, దిననాథ్, రాజారాం, చంద్రశేఖర్, లక్కన్, రవితేజ, పింటు తదితరులు పాల్గొన్నారు.

## అంధులు, శారీరక వికలాంగులు, బదిరులు, మానసిక వైకల్యం గల వారికి జిల్లా స్థాయిలో క్రీడలు

**మెదక్ అర్బన్, నవంబర్19 ప్రభాతవార్త:** జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు జిల్లా స్థాయి క్రీడలు అంధులు, శారీరక వికలాంగులు, బదిరులకు, మానసిక వైకల్యం గల దివ్యాంగులు జూనియర్స్ (10 సం॥ నుండి 17 సం॥ లోపు (బాలురు, బాలికలు)), సీనియర్స్ (17 సం॥ నుండి 54 సం॥ లోపు (మహిళలు, పురుషులు)) వేరు వేరుగా పరుగు పందెములు, షాట్‌పుట్, ట్రైసైకిల్ రేస్, జావెలిన్ త్రో, చెస్, కార్యం ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి బ్రమ్మజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అంధులు, శారీరక వికలాంగులు, బదిరులు, మానసిక వైకల్యం గల వారు జిల్లా స్థాయిలో క్రీడల్లో పాల్గొనుటకు 23వ తేదీన ఉదయం 9.00 గంటలకు లోపుగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికేట్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ క్రీడల్లో ఎంపికైన మొదటి విజేతలను హైదరాబాద్‌లో జరుగు రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడల కొరకు పంపడం జరుగుతుందన్నారు. ఎంపికైన విజేతలకు వచ్చే నెల 3వ తేదీన జరుగు జిల్లా స్థాయి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం వేడుకల కార్యక్రమం రోజున బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని దివ్యాంగులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ముదిరాజ్ మహా సభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**హుస్నాబాద్,నవంబరు19,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజున ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 21న నిర్వహించే ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవంతో పాటు మత్స్యకార దినోత్సవానికి సంబందించిన వాల్ పోస్టర్‌ను ముదిరాజ్ సంఘం నాయకులు పెండ్యాల ఐలయ్య,చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్,అక్కన్నపేట ఎంపిటిసి పెసరు సాంబరాజులు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా నిర్వహించే మహాసభలు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించడం జరుగుతుందని,ఈ మహాసభలకు నియోజకవర్గం నుండి మత్స్యకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

# టిఆర్ఎస్ గూటికి మాజీ ఎమ్మెల్యే శశి?

## పట్టుకోల్పోతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలు

**పాపన్నపేట,నవంబరు19,ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల అనంతరం విజయంతో కారు దూకుడుగా ప్రదర్శిస్తూ మాజీ శాసనసభ్యులు,శాసనమండలి సభ్యుల తో పాటు మండలాల,గ్రామాల ప్రజాప్రతినిధులపై దృష్టి సారించింది. పార్టీలోకి ఆహ్వానించి పార్టీ ప్రతిష్టతతో పాటు ప్రతిపక్షం లేకుండా చేసేందుకుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తుండంతో గత కొన్ని సంవత్సరాలుగా ఏ పార్టీలో చేరకుండా స్తబ్దగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డిని తెరాస పార్టీలోకి ఆహ్వానించడంతో ఆయన సైతం తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో తీర్థం పుచ్చుకోనున్నట్లు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.దీనికి తోడు మండల తెరాస పార్టీ ప్రజా ప్రతినిధులు సైతం మాజీ ఎమ్మెల్యే చేరికపై రహస్య సమావేశాలు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది.శశి రాకతో పార్టీలో ప్రయోజనాలు ఏమేర ఉన్నాయో నని అంతే కాకుండా స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కొరవడుతుందా అని సమాలోచనలు చేసి జిల్లా అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డికి సూచించినట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే శశి తెరాస తీర్థం పుచ్చుకుంటే మెదక్ నియోజకవర్గంలో భాజాపా,కాంగ్రెస్ పార్టీలకు గట్టి దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### శశి రాజకీయ ప్రస్థానం

మజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇలా ఉంది. పదేళ్ల శశి కుటుంభం సమితి అధ్యక్షుడుగా కొనసాగిమెదక్ ఎమ్మెల్యే వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంతో పాటు నియోజకవర్గంలో పట్లోళ్ల కుటుంబానికి మంచి ఆదరణ పొంది. గ్రామంలో తనకంటూ అభిమానులను కలిగి ఉన్నారు.ఆయన తండ్రి నారా యణరెడ్డి సైతం ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి మెదక్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.చదువుకునే రోజుల్లో శశి భాగ్యనగరంలోని ఉస్మానియో యూని వర్సిటీలో విద్యను అభ్యసించే సమయంలోనే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండడంతో యూనివర్సిటీ ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు.విద్యార్థి దశ నుండే శశి తండ్రితో రాజకయాల్లో చురుకుగా పాల్గొని తండ్రి విజయంలో కీలక పాత్ర పోశించేవారు.అప్పటి నుండే కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ఆయనకు మంజిపేరు తీసుకొచ్చింది. దీంతో ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ పొత్తు ఏర్పాటు చేసుకోవ డంతో ఆ స్థానం తెరాసకు కేటాయించడంతో ఆయన జనతా పార్టీ నుండి అభ్యర్థిగా పార్టీ బి ఫామ్ తీసుకుని మెదక్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.

### పట్టు కోల్పోతున్న కాంగ్రెస్

మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉండేది. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ మెదక్ ఎంపిగా గెలుపొంది ప్రధాన మంత్రి అయ్యారు.అంటే నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఏ మేర నాయకులు ,కార్యకర్తలు ఉన్నారో అవగతమౌతుంది.మంచి ఘన చరిత్ర గల కాంగ్రెస్‌లో కొంతమంది స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నియోజకవర్గంలో పట్టు సాధించిన నాయకులను పార్టీ దూరం చేసుకుంటుండడంతో పార్టీ అట్టడుకున చేరుకునే స్థాయికి చేరింది.పార్టీ ప్రతిష్టత కోసం కుటుంబం మొత్తం కాంగ్రెస్ కోసం పాటుపాడితే అలాంటి నాయకులను కాంగ్రెస్ చేతులారా దూరం చేసుకుంటుండడంతో ఆ పార్టీని వీడి ప్రజా ప్రతినిధులు వేరే పార్టీలలో చేరుతుండడంతో కాంగ్రెస్ పట్టు కోల్పో కతప్పదం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అయిల్ ఫామ్ సాగుకు జిల్లా లాభదాయకం..శ్రేయస్కరం

## టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి హరీష్‌రావు దిశానిర్దేశం

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అయిల్‌ఫామ్ సాగుకు జిల్లా లాభదాయకం.. శ్రేయస 2రమని..అంతర్జాతీయ డిమాండ్ ఉన్న పంట అయిల్ ఫామ్ సాగు ఉన్నదని రాష్ట్ర అర్థిక,అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు దిశానిర్దేశం చేశారు. అయిల్ ఫామ్ తోటల సాగు పెరుగుదలతో జిల్లా రైతులకు ఉజ్వల భవిష్యత్ ఉన్నదని..మొదటి ప్రాధాన్యత కింద అయిల్ ఫామ్ విరివిగా సాగు జరిగేలా చొరవ చూపాలని వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులను మంత్రి అదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ, అన్ని మండలాలు, గ్రామ రైతు బంధు సమితి నాయకులు, జిల్లాలోని 10 ఎకరాల భూ విస్తీర్ణం కలిగిన 3215 మంది రైతులతో కలిపి మొత్తం 4 వేల 200 మందితో అయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎఈఓల క్లస్గర్ వారిగా అయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 50 వేల ఎకరాలలో అయిల్ ఫామ్ తోటల సాగు లక్ష్యంగా ఉండగా ఇప్పటీ వరకు జిల్లాలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం లేదన్నారు. అయిల్‌ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారిధించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్కరికీ 10 ఎకరాల భూమి విస్తీరణం కలిగి ఉన్న రైతులు 3215 మంది ఉన్నారని 50 వేల 112 ఎకరాల మేర అయిల్‌ఫామ్ తోటలు సాగు చేయడానికి అనుకూలంగా ఉందని రైతులు అయిల్‌ఫామ్ సాగు చేసేలా చొవర చూపాలన్నారు. అయిల్‌ఫామ్ సాగు విషయంలో ఏఈఓలు, విస్తరణ అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవన్నారు. అయిల్‌ఫామ్ సాగు కోసం వంద శాతం రాయితీపై ఎస్సీ, ఎస్టీలకు డ్రిప్ అందివ్వడం జరుగుతుందని 90 శాతం రాయితీపై డ్రిప్ అందిస్తున్నట్లు రైతులకు వివరించాలన్నారు. అయిల్‌ఫామ్ సాగుపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి సాగు చేసేలా చూడాలన్నారు. జిల్లాలో 12 వేల మంది రైతులకు రుణ విముక్తి కలగనున్నందని మంత్రి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా ఉద్యానవన శాఖ డీడీ రామలక్ష్మి, రైతు బంధు సమితి జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పేరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ రమణకుమార్

## పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**సంగారెడ్డి టౌన్, నవంబరు 19, ప్రభాతవార్త:** పోలీసుల కాననియామకంలో భాగంగా శారీర దారుడ్య పరీక్షల నిర్వహణ కోసం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో చేసిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ యం రమణకుమార్ శనివారం పరిశీలించారు. ఇటీవల నిర్వహించిన ప్రిలిమనరీ రాత పరీక్షల్లో అర్హత సాధించిన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు శారీరధారుఢ్య పరీక్షల నిర్వహణ కోసం జిల్లా పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో 16వందల ట్రాక్‌ను, లాంగ్ జంప్ కోసం రెండు డిచ్‌లు చదును చేయించి షార్ట్ పుట్ క్సోం రెండు విభాగాలు ఏర్పాటు చేశారు. పేరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ పూర్తి పారదర్శకంగా, సిసి కెమెరాల నిఘాలో శారీరకధారుడ్య పరీక్షలు జరుగుతాయన్నారు. నియామకాల్లో అవకతవకలకు అవకాశం లేకుండా పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు మధ్యవర్తుల మాయమాటలకు గురికాకుండా పారదర్శకంగా కొనసాగే కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ రమణకుమార్ సూచించారు.

## ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

**భారతినగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సింధు ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, నవంబరు 19, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలో ఎంఐజి కాలనీలో సుమారు రూ.30లక్షలతో సిసిరోడ్డు పనులను శనివారం భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రణాళికబద్ధంగా చేపట్టడం జరుగుతుందన్నారు. సిసిరోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రమేష్, మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్, నాగమణి, టిఆర్ఎస్ నాయకులు సంపత్‌గౌడ్, చిన్న, తారాసింగ్ రాకేష్, కాలనీ ప్రెసిడెంట్ బాలయ్య, డైరెక్టర్లు సత్యనారాయణ, వెంకట్‌రావు, మాజీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఓంకార్, మహిళ నాయకులు సంధ్య, స్వర్ణలత, లక్ష్మి, ప్రతాప్, ఆంజనేయులు, గిరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్08.విద్యార్థినికి ప్రశంసా పత్రం అందిస్తున్న దృశ్యం

# యువత క్రీడల్లో రాణించాలి

## మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రాజనర్సు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని.. యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ముర్షద్ గడ్డ దర్గా మైదానం అవరణలో నిర్వహిస్తున్న రాష్ట్ర జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలను శనివారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలను సిద్ధిపేటలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు నాయకత్వంలో సిద్ధిపేట అన్ని రంగాల్లో అదర్శంగా నిలుస్తుందని..క్రీడలకు అవసరమైన సకల సౌకర్యాలను అందిస్తున్నారని తెలిపారు. సిద్ధిపేటను క్రీడ హబ్‌గా మార్చిన ఘనత మంత్రి హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకొని ఓడిపోయిన వారు నిరుత్సాహానికి గురికాకుండా భవిష్యత్‌లో గెలుపుకోసం క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. మునుముందు వెయిట్ లిఫ్టింగ్‌కు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. టి.రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ క్రీడ వలన విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్ర క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. పోటీలకు 17 జిల్లాల నుంచి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు వివరించారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం మాట్లాడుతూ గతంలో ఉమ్మడి జిల్లా సంగారెడ్డి కేంద్రంగా మాత్రమే వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించే వారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వెయిట్ లిఫ్టింగ్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు.



రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ అందించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన మంత్రి తన్నీరు హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా మహిళ విభాగం పోటీలను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా యువజన క్రీడాధికారి, రాష్ట్ర పోటీల పరిశీలకులు నాగేందర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వెయిల్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, టిఅర్ఎస్ శ్రేణులు, పీఈటిఎలు జంగిటి కనకరాజు, కలకుంట్ల మల్లికార్జున్, నాగరాజురెడ్డి, సాయి, వంగ తిరుమల్‌రెడ్డి, వహీద్‌ఖాన్, రామ కోటేశ్వరరావు,శివగణేష్, రాజమోహన్‌గౌడ్, బిక్షపతి, తోట సతీష్, కదుర్ల హరికిషన్, మురళిదర్,సురేష్, భరత్‌రెడ్డి, ప్రవీణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్,ఎమ్మెల్సీ కవితల దిష్టిబొమ్మలు దహనం

**- ఎంపి అరవింద్ ఇంటిపై దాడి పిరికిపందల చర్య**
**-బిజెపి నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**గజ్వేల్,నవంబరు 19 ప్రభాతవార్త :** నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఇంటిపై దాడి చేయడం పిరికిపందుల చర్య అని గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు బండారు మహేష్ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఎం కేసిఆర్, ఎమ్మెల్సీ కవిత ల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శుక్రవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గారి జూబ్లీహిల్స్‌లో ఉన్న ఇంటిపై కొంతమంది టీఅర్ఎస్ గుండాలు దాడి చేసి ఇంటిని ద్వంసం చేశారన్నారు. ఇంట్లో ఉన్న సామాగ్రిపై ఇంట్లో ఉన్న వారి బంధువులపై దాడి చేశారన్నారు. గుండా రాజకీయాలకు తెగబడుతూ గుండా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తల ఓపికని చేతగానితనంగా బావించొద్దన్నారు.బిజెపి కార్యకర్తలు తల్చుకుంటే టీఅర్ఎస్ నాయకుల ఇండ్లల్లోంచి బయటకు రావాలి అంటేనే లాగులు తడిసిపోవాలని హెచ్చరించారు. రాష్ట్ర పార్టీ పిలుపు కోసం ఎదురుచూస్తున్నారని, దాడికి ప్రతి దాడి తప్పకుండా ఉంటుందని అని హెచ్చరించారు. సిఎం కేసిఆర్, ఎమ్మెల్సీ కవిత ల దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బిజెపి నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు ఉప్పల మధుసుధన్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, మండల సీనియర్ నాయకులు తుమ్మ తిరుపతి, పట్టణ,మండల ప్రధాన కార్యదర్శిలు పెండ్యాల శ్రీనివాస్, వంజరి రాజు, పంజాల అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులు మధుగారి రామఖంత్, పంజాల వెంకటేష్ గౌడ్,మేర నవీన్‌కుమార్,మైనవిజయ్, యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్, ఆనంద సాయిగౌడ్, గడ్డమీది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



గజ్వేల్‌లో సిఎం కేసిఆర్, ఎమ్మెల్సీ కవితల దిష్టిబొమ్మలు దహనం చేస్తున్న దృశ్యం

## నేషనల్ చిల్డ్రన్ సైన్స్ రాష్ట్ర స్థాయి పోటీకి హుస్నాబాద్ ప్రాజెక్టు

**హుస్నాబాద్,నవంబరు19,ప్రభాతవార్త**

నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో హుస్నాబాద్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు సంబందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.శనివారం రోజున సిద్ధిపేటలో ప్రాజెక్టును తయారు చేసిన విద్యార్థిని బండారు పూనమ్‌తో పాటు గైడ్ టీచర్ మార్కండేయను హుస్నాబాద్ ఎంఈవో దేశిరెడ్డితో కలసి అభినందించి విద్యార్థికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.తమ పాఠశాల విద్యార్థి ప్రతిభ చూపడం సంతోషంగా ఉందని బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండారు మనీల అన్నారు.



విద్యార్థినికి ప్రశంసా పత్రం అందిస్తున్న దృశ్యం



హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మీరెడ్డి

## వైభవంగా ఆలయ వార్షికోత్సవం

**చిన్నశంకరంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతనలతోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి జంగరాయి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో 22వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ ఆవుల గోపాల్‌రెడ్డి, వడ్ల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను వినియోగించుకోవాలి



ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచి మీనా

**చిన్నశంకరంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి మరుగుదొడ్లను వాడుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గజగట్లపల్లి సర్పంచి మీనా అన్నారు. శనివారం మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని పురస్కరించుకోని మరుగుదొడ్డి వినియోగంపై ప్రాథమిక విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జనకు స్వస్తి చెప్పి, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మండల కేంద్రమైన చిన్నశంకరంపేటతో పాటు జంగరాయి, చందాపూర్, భాగీర్తిపల్లి, మిర్జాపల్లి తండా తదితర గ్రామాలలో ప్రజాప్రతినిధులు మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, ప్రధానోపాధ్యాయుడు ప్రనిద్, నరేష్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆలయంలో సోమవారం అర్చనలు, దీపారాధన కార్యక్రమాలు

**కొల్చారం, నవంబర్19 ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని 21వ సోమవారం మండల కేంద్రమైన కొల్చారంలోని వీరభద్ర ఆలయంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉదయం నుండి రాత్రి వరకు అర్చనలతో పాటు సాయంకాలం పెద్దఎత్తున దీపారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ర్యాగల ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని, భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**వెల్దుర్తి, నవంబర్19 ప్రభాతవార్త:** మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్ తండాకు చెందిన రాణికి రూ.31,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం సర్పంచి గోపి నాయక్, నాయకులు లోక్యా నాయక్, తుల్జా నాయక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. పేదలను ఆపదలో ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతో దోహదపడుతుందన్నారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**నిజాంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతిచెందిన సంఘటన నిజాంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం బచ్చురాజుపల్లి గ్రామానికి చెందిన నేనావత్ బోటియా శుక్రవారం సాయంత్రం తన సొంత పని నిమిత్తం నిజాంపేట మండల కేంద్రానికి వచ్చి తిరిగి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో ఎమ్‌హెచ్ 23 ఎడి 1705 గల కారు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## పాఠశాలలో భోజనశాల భవన నిర్మాణానికి భూమిపూజ



రామవరం గ్రామంలో ఉన్నత పాఠశాలలో భోజనశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాలోతు లక్ష్మిభీలూనాయక్

**అక్కన్నపేట, నవంబరు19, ప్రభాతవార్త** అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జడ్‌పి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజనానికి గాను విద్యార్థుల సౌకర్యార్థం భోజనశాల భవన నిర్మాణానికి అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలూ నాయక్ భూమిపూజన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అక్కన్నపేట జడ్‌పిటిసి సభ్యురాలు భూక్య మంగ శ్రీనివాస్, రామవరం ఎంటిసి సభ్యులు లింగాల శ్రీనివాస్, సర్పంచ్ వనపర్తి స్వప్న, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు, నాయకులు లింగాల సాయన్న, గ్రామ వార్డుసభ్యులు, పార్టీ నాయకులు హాజరయ్యారు.

## పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**హుస్నాబాద్, నవంబరు19, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణ ంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజున పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు అధ్యాపకులను శాలువాలతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్‌తో పాటు అధ్యాపక బృధంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

**నిజాంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** నిజాంపేట మండల కేంద్రంలో శనివారం రోజున గురుస్వామి నాయిని వెంకటేశం స్వగృహంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం గురుస్వాములు రెడ్డిశెట్టి రవీందర్, రంజిత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అయ్యప్పకు అభిషేకాలతో పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా సుమారు 100 మంది అయ్యప్ప భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప భజన సంకీర్తనలు పాడారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు, పెద్ద పైడి నవీన్‌రెడ్డి, యాదగిరి గౌడ్, బాలకృష్ణ, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్

## పోడు భూముల రైతుల చిరకాల స్వప్నం నెరవేరింది

**-జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్**

**కొల్చారం, నవంబర్19 ప్రభాతవార్త:** దున్నే వాడికే భూమి హక్కు పత్రాలు ఇవ్వాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ కళ సాకారం కావడంతో, పోడు భూముల రైతుల చిరకాల స్వప్నం నెరవేరిందని కొల్చారం జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. శనివారం కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో స్థానిక సర్పంచి ఉమారాణి శ్రీకాంత్ అధ్యక్షతన పోడు భూములపై గ్రామ సభను నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో 44 మంది రైతులు పోడు భూములు సాగు చేస్తుండగా 40 మంది రైతులను అర్హులుగా ఫారెస్ట్ అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ముత్యంగారి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డిల సహకారంతో ఎన్నో ఏండ్ల నుండి పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్య పరిష్కారమైందన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. మరో నలుగురు రైతులు కూడా అర్హులేనని ఆర్డీవోకు దరఖాస్తు చేసి వారికి హక్కు పత్రాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీహరి, సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, ఎంపీటీసీ మలావత్ లలితా రామచంద్రర్ నాయక్, మాజీ సర్పంచి చందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా వెళ్లిన అయ్యప్ప స్వాములు



పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప స్వాములు

**కొల్చారం, నవంబర్19 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కంది ప్రతాప్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఐదుగురు అయ్యప్ప స్వాములు కంది నుంచి మొదలుకొని శనివారం సాయంత్రం మండల పరిధిలోని దుంపలకుంట్ల, రంగంపేట, ఘనపూర్, పోతంశెట్టిపల్లి గ్రామాల మీదుగా మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై ఏడుపాయలకు పాదయాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో గురుస్వామి దీవెనలతో ఈ పాదయాత్ర విజయవంతంగా జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లా కంది నుంచి ఏడుపాయల వరకు సుమారు 70 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్లామని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, అందరూ బాగుండాలని అమ్మవారిని వేడుకొని ప్రత్యేక పూజలు చేశామన్నారు.

## కొల్చారంలోని శివాలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

**కొల్చారం, నవంబర్19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంలో శివాలయంలో శ్రావణ చివరి శనివారం కావడంతో చౌరిగారి చిన్న రాములు దంపతులు శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం హనుమంతునికి విగ్రహానికి చంద్రాన్ని పెట్టించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. భక్తులు పాల్గొని శివలింగానికి మొక్కులు చెల్లించుకొని తీర్థప్రసాదాలు మురళి పంతులు భక్తులకు అందజేశారు.

## గరీబీ హఠావో అంటూనే హరిత విప్లవం సాధించిన మహనీయురాలు ఇందిరమ్మ



ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగిస్తున్న లింగమూర్తి

**హుస్నాబాద్, నవంబరు19, ప్రభాతవార్త**

వ్యవసాయరంగాన్ని అభివృద్ధిలోకి తెచ్చేందుకు పంట ఉత్పత్తుల పెంపొందించడానికి హరితవిప్లవం దిశగా అడుగులేస్తూనే పేదరిక నిర్మూలనకు గరీబీ హఠావో అంటూ నినదించిన మహనీయురాలు ఇందిరమ్మ అని హుస్నాబాద్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. శనివారం ఇందిరమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి సభ్యులు కేడం లింమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకు పొఖ్రాన్ అణుపరీక్షలను చేపట్టిన ఘనత ఇందిరమ్మదేనన్నారు. 20సూత్రాల అమలు కార్యక్రమం లాంటి కార్యక్రమాలతో పరిపాలనలో చెరగని ముద్ర వేసింది స్వర్గీయ ఇందిరా గాంధీ అని ప్రభాకర్‌గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తాను చాటాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. 2023లో అటు కేంద్రంలూనూ తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతీ కార్యకర్త అకుంఠిత దీక్షతో పాటుపడాలని కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేడం లింగమూర్తితో పాటు, మండల పార్టీ అధ్యక్షులు బంక చందు, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, నాయకులు ప్రముఖ న్యాయవాది చిత్తారి రవిందర్, ఎస్సీ సెల్‌నాయకులు వెన్న రాజు, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, , కౌన్సిలర్లు భూక్య సరోజన, పున్న లావణ్యసది, మాజీ ఎంపిటిసి సభ్యులు మహ్మద్ హసన్, మహిళా అధ్యక్షురాలు బ్రాండిన, మాజీ వార్డుసభ్యులు మైదంశెట్టి వీరన్న, బూరుగు కిష్టస్వామి, మైల కొమురయ్య, ఎస్టీసెల్ నాయకులు భీక్యానాయక్, బిసిసెల్ నాయకులు పోతుగంటి బాలయ్య, కిషాన్‌సెల్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు జాజుల చంద్రయ్య, జవహర్‌నాయక్, వేల్పుల సంపత్, బెజ్జంకి బాబు, కమలహాసన్, మారుపాక గణేష్, లక్ష్మారెడ్డి, రమేష్, ఏదునూరి సుదాకర్, సావుల రాజయ్య, పున్న రంజిత్‌రెడ్డి, యాదగిరి, జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్‌లో విద్యార్థుల స్వచ్ఛతారన్

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 19, ప్రభాతవార్త:**

సంపూర్ణ స్వచ్ఛత కోసం ప్రపంచ మరుగుదొడ్డి దినోతనంసవం సందర్భంగా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం నాడు స్వచ్ఛతారన్ కార్యక్రమం చేపట్టారు. గ్రామపంచాయతీ సెక్రటరీ భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీ గ్రామంలో వీధి వీధి తిరుగుతూ స్వచ్ఛతపై పలు నినాదాలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐరేని రవీందర్‌గౌడ్ విద్యార్థుల చేత "చెత్త వేయకు- పాపం చేయకు", సెల్‌ఫోన్‌కు ఎందుకు తొందర - మరుగుదొడ్డి కట్టు ముందర అంటూ నినాదాలు చేయించారు. అలాగే గ్రామంని పలువురికి మరుగుదొడ్డి కట్టని వారిలో ప్రేరణ కలిగే విధంగా ఊరంతా తిరిగారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీపక్‌రెడ్డి, లావణ్య, ఉపాధ్యాయుడు జి. నాగేశ్వర్‌రావు, పరుశురాములు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



బ్లాస్టింగ్ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జిల్లా మైనింగ్ ఏడీ జయరాజ్

## బ్లాస్టింగ్ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన మైనింగ్ ఏడీ

**వెల్దుర్తి, నవంబర్19 ప్రభాతవార్త:** మాసాయిపేట మండల పరిధిలోని రామాంతాపూర్ వద్ద గల కంకర మిషన్ అక్రమంగా బ్లాస్టింగ్‌లు నిర్వహించడంతో వ్యవసాయ పొలాల్లో బండరాళ్ల పడి గ్రామస్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ మాలతికి గ్రామస్థులు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు శనివారం జిల్లా మైనింగ్ ఏడీ జయరాజ్ బ్లాస్టింగ్ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. కంకర మిషన్ ఏర్పాటు చేసి ప్రదేశాన్ని, దాని స్థితి గతులను పరిశీలించారు. నివేదికను పై అధికారులకు పంపిస్తామని, తద్వారా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కార్మికులకు హమాలీ పని కల్పించాలి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

**వెల్దుర్తి, నవంబర్19 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో స్థానిక హామాలీలకు పని కల్పించకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన హమాలీలకు పని కల్పిస్తున్నారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. మల్లేశం అన్నారు. దీనికి నిరసనగా శనివారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ సురేష్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక కార్మికులు, హమాలీలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పని కల్పించాలన్నారు. అలా కాకుండా ఇతర రాష్ట్రాల వారికి పని కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు. పీఏసీఎస్‌ల చైర్మన్‌లు ఈ సమస్యను పరిష్కరించాలని, స్థానిక కార్మికులకు కొనుగోలు కేంనరదాల్లో పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యను పరిష్కరించకుంటే తాము కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, శంకర్, మధు, రాజు, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఇంటిపై టిఆర్ఎస్ గుండాల దాడి హేయమైన చర్య



పార్లమెంట్‌సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాల దాడిని నిరసిస్తూ బిజెపి రాస్తారోకో, నిరసన

**హుస్నాబాద్, నవంబరు19, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులే భౌతికదాడులకు పురమాయించేలా ప్రవర్తించడం అతి హేయమైన చర్యగా అభివర్ణిస్తూ హుస్నాబాద్ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పట్టణంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టి భగ్గుమన్నారు. శనివారం నాడు పట్టణంలో పార్లమెంట్‌సభ్యులు దర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాలు దాడి జరిపి ఇంటిని చెల్లాచెదురుగా ధ్వంసం చేయడాన్ని వారు తప్పుబట్టారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు పెను ప్రమాదమని వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు, కౌన్సిలర్ కోమటి స్వర్ణలతసత్యనా రాయణ, అసెంబ్లీ కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, కందుకూరి సతీష్, బోనగిరి రవి, తోట స్వరూప, తోట సమ్మయ్య, సాయికుమార్, పోలోజు రాజేందర్, బానోతు అనిల్‌కుమార్, లావుడ్యా వీరానాయక్, ఒగ్గోజు వెంకటేశ్వర్లు, సురేష్‌నాయక్, డాక్టర్ అక్కు శ్రీనివాస్, జున్నోజు శ్రీకాంత్, మిల్కూరి నవీన్, ఒంప్రకాశ్, బొల్లి శ్రీనివాస్, భూక్య సంపత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్‌టాయిలెట్‌లతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**చైర్‌పర్సన్ ఆకుల రజిత**



టాయిలెట్ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, నవంబరు19, ప్రభాతవార్త**

ఆరుబయట మలమూత్ర విసర్జన చేయకుండా ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పిలుపునిచ్చారు. శనివారం నాడు ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలిలోని పబ్లిక్‌టాయిలెట్‌ను పరిశీలించి శుభ్రం చేయిచారు. ఈ సందర్భంగా ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ పబ్లిఖ టాయిలెట్‌లనే కాకుండా ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లోనూ శుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. అందరూ పబ్లిక్ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని చెబుతూ ఆరుబయట మలమూత్ర విసర ్జున చేసి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా బాధ్యులు కాకూడదని మితవు చెప్పారు. పట్టణ ప్రగతి సిటిజన్ మానిటరింగ్ సిస్టం అనే యాప్ ద్వార క్యూఆర్‌కోడ్‌తో ప్రజలు తమ అభిప్రాయాలను తమకు తెలియచేయాలని ప్రజలందరికి విజ్ఞప్తి చేశారు. సానిటరీ వెండింగ్ మిషన్ ఇన్సినేటర్ పబ్లిక్ టాయిలెట్‌లో ఉంచాలని వీటిని కూడా వినియోగించుకోవాలని ఆకుల రజితవెంకన్న ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కొంకటి నళినీదేవిరవి, కోమటి స్వర్ణలతసత్యనారాయణ, పెరుక భాగ్యరెడ్డి, పర్యావరణ ఇంజినీర్ రవికుమార్, వార్డు అధికారి రాజమౌళి, శేఖర్, ఆర్‌పిలు లావణ్య, అరుణ, జవాన్లు సారయ్య, ప్రభాకర్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేర్‌టేకర్ రాజును మున్సిపాలిటీ వారు సన్మానించారు.



స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎంపిపి కీర్తన**

**కొమురవెల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతారని ఎంపిపి తలారి కీర్తన కిషన్ అన్నారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని కొమురవెల్లిలో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తడిపొడి చెత్తను వేర్వేరుగా చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లతాకిష్టయ్య, జడ్పీటిసి సిద్దప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయడానికి సైనికుల్లా పని చేద్దాం



నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త :** బిజెపి మండల కార్యదర్శిగా గొల్లపల్లి అంజనేయులు నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం అంజనేయులకు నియామకం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి భవిష్యత్‌లో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన, పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్‌గౌడ్, వెంకటరెడ్డిలకు అంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటరెడ్డి, ఎక్కల దేవి మధు, బొడుగం కృష్ణారెడ్డి, రాజుచారి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ నరేష్‌రెడ్డి

**బెజ్జంకి, నవంబర్ 19, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ నందిరెడ్డి నరేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గాగిళ్లపూర్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు సీసీ కెమెరాల అవసరం ఫ్రెండ్లీ పోలీసింగ్, సైబర్ క్రైం వటి పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. చరవాణి ద్వారా అపరిచిత వ్యక్తులు సంప్రదించి మీ వ్యక్తిగత సమాచారం, ఓటీపీ వంటి నంబర్లను తెలియజేయరాదన్నారు. అలాంటి వివరాలు వెంటనే పోలీసు స్టేషన్‌లో తెలుపాలన్నారు. రైతులు తమ పంట నగదు బ్యాంకులలో జమ అవుతుంటాయని జాగ్రత్త ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అన్నాడి సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి కొమిరె మల్లేశం, ఉప సర్పంచ్ తిరుమల, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడబిడ్డ కుటుంబాలకు భరోస కళ్యాణ లక్ష్మీ

**ఎమ్మెల్యే రసమయి**



కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే రసమయి

**బెజ్జంకి, నవంబర్ 19, ప్రభాతవార్త:** పేదింటి అడబిడ్డ కుటుంబాలకు భరోసాగ కళ్యాణ లక్ష్మీ పథకం ఉందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తోటపల్లి, గాగిల్లాపూర్, గుగ్గిళ్ల, బెజ్జంకి క్రాసింగ్, దాచారం, బెజ్జంకి గ్రామాల్లో వేకువ జామున ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక సర్పంచ్‌లతో కలిసి పర్యటించి పలువురు కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు చెక్కులను నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేదల కోసం అమలు చేస్తున్న పథకాలలో కళ్యాణ లక్ష్మీ పథకం పేదలకు వరంగా, భరోసాగా మారిందన్నారు. అలాగే పలువురికి సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులను అందించారు. మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా సంఘం భవనాన్ని పరిశీలించారు. తోటపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి మండల కేంద్రంలో డివైడర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు లింగాల నిర్మల, బోయినిపల్లి నర్సింగరావు, అన్నాడి సత్యనారాయణరెడ్డి, సీత లక్ష్మీ, టేకు తిరుపతి, పెంటమీది శ్రీనివాస్‌గౌడ్, ద్యావనపల్లి మంజుల, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, పాకాల మహిపాల్‌రెడ్డి, తిరుపతి, లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్, శేఖర్‌బాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాల అదుపునకు సీసీ కెమెరాలు దోహదం

**తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి**

**నిజాంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** నేరాల అదుపునకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శనివారం రోజున దాత గోపాల్‌రెడ్డి ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల క్రైమ్ రేటు తగ్గుతుందని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాల్సిందిగా కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల దాతలని మరియు డిఎస్పీని సన్మానించారు. ఈకార్యక్రమంలో రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్రవర్ధిని, ఎంపీటీసీ రాజిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు



సీసీ టీవీని ప్రారంభిస్తున్న డిఎస్పీ, మరియు దాత



కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులు పంపిణీ

**సదాశివపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:** సదాశివపేట మండల కేంద్రంలోని స్థానిక ఐబి కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. సదాశివపేట పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలకు చెందిన లబ్దిదారులకు 16లక్షల 25వేల రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పేదలు పెళ్ళి చేసి ఇబ్బందుల పాలు కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రము కేసిఆర్ ప్రవేశపెట్టారన్నారు. లబ్దిదారుల తరపున ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి హరీష్‌రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తొంట యాదమ్మ కిష్టయ్య, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఆర్ఐ గణేష్, పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, ఎంపిటిసి సునితా సుధాకర్, సర్పంచులు సంగమేష్, శ్రీహరి, గుండయ్య, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 80లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**



అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు 80లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. మండలంలోని సత్వార్, బుర్దిపాడ్ తుంకుంట, కొత్తూర్(బి) గ్రామాల్లో80లక్షల రూపాయలతో నిర్మించే సిసి రెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 138 గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు 20లక్షల రూపాయల చొప్పున 27 కోట్ల60లక్షల రూపాయలతో అభివృద్ధి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మండల అధ్యక్షులు యంజి రాములు, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు శెట్టి రాథోడ్, ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నారాయణ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రాజు, హీరు రాథోడ్, అమిత్, వహీద్, పిఎసిఎస్ డైరెక్టర్ మచందర్, మండల యువత అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సరస్వతీరెడ్డి, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు మాణిక్‌రెడ్డి, కరణ్‌రాజ్, రాని అబ్రహం, పార్వతీ, బ్యాగరి శంకర్, ఇజ్రాయిల్ బాబి, జగదీష్, బాబు, శరణయ్యస్వామి, దేవిడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు

**బిజెపి జిల్లా అధ్యక్షులు : శ్రీకాంత్‌రెడ్డి**



బిజెపి ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం

**సిద్ధిపేట రూరల్, నవంబర్ 19,ప్రభాతవార్త :** ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరూ తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని అంధ్రాబ్యాంకు సమీపంలో బిజెపి అధ్వర్యంలో 17 యేండ్లు దాటిన యువతి, యువకులకు నూతన ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 18 యేండ్లు నిండిన ప్రతి యువత తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించుకోవాలన్నారు. ఓటు నమోదు చేసుకోవడంతో పాటు ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ద్వారా పాలకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని దేశ, రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించడానికి ఓటు తీర్పు ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. కుల, మత, ప్రాంత, లింగ , జాతి, భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 యేండ్లు నిండిన పౌరులకు భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఉపేందర్‌రావ్, గుండ్ల జనార్ధన్, శివకుమార్, సత్యనారాయణ, పద్మ, యాదన్ రావు, కృష్ణ, వెంకట్, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



ఇందిరా గాంధీకి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని శనివారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్, టిపిసిసి సభ్యుల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు జరుపుకున్నారు. జాతీయ రహదారి పక్కలో గల ఇందిరా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలుతో నాయకులు పి నర్సింహారెడ్డి, ఎస్‌సి సెల్ చైర్మన్ భీమయ్య, బి గోపాల్, రాచప్ప, మాజీ కౌన్సిలర్ కె సుజాత, నాగిరెడ్డి, మల్లికార్జున్, జహీర్, బాబ్లూ, నరేష్, నిజాం, శాంత్‌కుమార్, నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు వై నరోత్తం వెంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, మండల కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దిన్, మాజీ సర్పంచ్ శంకర్, యండి యూసుఫ్, షరీఫ్, శ్రీకాంత్, నిజామోద్దిన్, విఠల్, బాల్‌రాజ్, పెంటన్న, నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

# శీతల పెట్టెల్లో నిల్వ చేసిన మాంసం విక్రయాలు ..!

**-అక్రమ వ్యాపారంతో లాభాలు గడిస్తున్న మాంసం విక్రయదారులు**
**-చోద్యం చూస్తున్న మున్సిపాలిటీ అధికారులు**

**హుస్నాబాద్,నవంబరు19,ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మాంసం విక్రయదారులు ఇక్కడి ప్రజల ఆరోగ్యాన్ని చిధ్రం చేసేలా మాంసం కుళ్ళిపోకుండా ఉండేందుకు గాను శీతల పెట్టెల్లో పెట్టి (రిఫ్రిజిరేటర్)యధేచ్ఛగా మాంసం విక్రయాలు చేస్తూ అక్రమంగా లాభాలు గడిస్తున్నా మున్సిపాలిటీ చోద్యం చూస్తూ విక్రయదారులకు నోరుమూసుకుని సహకరిస్తూ వంతపాడుతోంది.తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగా కాకుండా అధిక ధరలకు ప్రజలకు మాంసం విక్రయిస్తూ తమ లాభార్జన కొసాగిస్తున్నా మున్సిపాలిటీ అధికారులు మాత్రం కిమ్మనకుండానే ఉంటున్నారు.రోగాల బారిన పడిన గొర్రె పిల్లలను అతితక్కువ ధరలో కొనుగోలు చేసి రాత్రి రాత్రి ఆ మాంసాన్ని ఫ్రిజ్‌లో భద్రపరిచి అదే మాంసాన్ని మరుసతి రోజున ప్రజలకు విక్రయిస్తున్నారు.ఇదే కాకుండా హుస్నాబాద్ పట్టణంలోని దాదాపు పదిమంది మాంసం విక్రయదుకాణాలు నిర్వహిస్తూ అనారోగ్యానికి గురై మృత్యుదశకు చేరకున్న గొర్రె పిల్లలను కొనుగోలు చేసి రాత్రిరాత్రి తెగనరికి తెల్లవారి ప్రజలకు అదే మాంసాన్ని అంటగడుతున్నా ఏమాత్రం మున్సిపల్‌శాఖ అధికారులు పటి ంచుకోవడం లేదని బాహాటంగా ఆరోపణలు విన్పిస్తున్నాయి.పట్టణంలోని అంబేద్కర్ కూడలి సమీపంలోనూ అలాగే బస్టాండ్ ప్రాంతంలో, మల్లెచెట్టు సమీపంలో,దీంతో పాటు నెహ్రు విగ్రహం,గాంధీ విగ్రహం సమీపంలోనూ మాంసం విక్రయదారులు మత కొట్లను నిర్వహిస్తున్నారు.మాంసం విక్రయాలు చేసే ముందు విక్రయదారులు తమ మండిలో గొర్రెపిల్లలను కోసి మున్సిపాలిటీ వారు మాత్రం పర్యవేక్షించి ముద్రను సైతం వేస్తున్న దాఖాలు ఎక్కడ కన్పించడం లేదని పలువురు ప్రజలు మండిపడుతున్నారు.మున్సిపాలిటీ అధికారులకు ప్రజల ప్రాణాల పట్ల ఇంత శ్రద్దనా అని ప్రశ్నిస్తున్నారు.మాంసం విక్రదారులతో మున్సిపాలిటీ అధికారులకు ఏమైనా అమ్యామ్యాలున్నాయా అని అనుమానపడుతూ ఈసడించుకుంటున్నారు.హుస్నాబాద్ పట్టణంలో గత రెండు మాసాలుగా కమిషనర్‌కు ఫిర్యాదు చేద్దామని చూస్తున్నా ఆ అధికారి బదిలీపై వెళ్ళారా లేక దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళారా అని తెలియక ఇక్కడి ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.ప్రస్తుతం ఇంచార్జి అధికారి అయినా ప్రజల ఆరోగ్యానికి అనుగుణంగా మాంసం విక్రయాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హుస్నాబాద్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధ్యం చెత్తాచెదారంపై నిత్యం పర్యవేక్షిస్తూ కాలనీల్లో అవగాహన కల్పిస్తున్న పట్టణ మున్సిపల్ పాలకవర్గమైనా ఈ మాంసం విక్రయాలపై ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.పట్టణంలో ఎవరు శీతల పెట్టెల్లోని మాంసాన్ని అంటగడుతున్నారో అనేది మున్సిపల్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



యుథేచ్ఛగా మాంసం విక్రయాలు దృశ్యం (సేకరణ)



కార్తీక మాస పూజల్లో పాల్గొన్న భక్తులు తదితరులు

## జల హనుమాన్ ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు, అన్నదానం

**నర్సాపూర్,,నవంబర్ 19 .ప్రభాతవార్త:** నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోకార్తీక మాసం చివరి శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 7 శ్రీ సత్యనారాయణసాక్వమి వ్రలాలను భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అంతేగాక కార్తిమాస చివరి శనివారం అయినందున భక్తులు సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటిలో పిజికల్ వర్క్ షాప్




కళాశాలలో నిర్వహించిన వర్క్ షాప్ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్‌లు తదితరులు

**నర్సాపూర్,,నవంబర్ 19 .ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బాహా ఎస్ఏఈ ఇండియా అధ్వర్యంలో రెండు రోజుల పిజికల్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో సౌత్ఇండియా రీజియన్ ఎస్ఏఈ బాహా నుండి వివిధ కళాశాలల నుండి సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ వర్క్ షాప్ సదస్సుకు ఎస్ఏఈ ఇండియా హైద్రాబాద్ చైర్మన్ ప్రొఫెసర్ ఉమామహేశ్వర్. బాహా ఎస్ఏఈ ఇండియా అడ్వైజర్ డాక్టర్ కె. సి. వోరా, జడ్ఎఫ్ డైరెక్టర్ అశోక్‌షూ, ఎస్ఏఈ అల్యుమిని లాస్యలు ముఖ్య అతితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వోరా మాట్లాడుతూ ఇంతకు ముందున్న పోటీలతో పోల్చితే ఈసారి బ్యాటరీ స్వాపింగ్, బ్యాటరీ డిజైన్ మార్పులతో వాహనాలు తయారు చేయడానికి అనుమతిస్తున్నారని తెలిపారు ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ పోటీల యొక్క ప్రాముఖ్యత వివరిస్తు భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల పోటీలు హైడ్రోజన్ ఇందనంతో నడిచే పోటీలుగా ఎమ్. బాహా పోటీలు అటానమస్ పోటీలుగా మారనున్నాయని తెలిపారు. సెక్రటరి ఆదిత్య మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో పోటీ స్పూర్తిని నింపుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ మురళీకృష్ణ, మేనేజర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

**గివ్ ఇట్ ఏషాట్ క్యాంపెయిన్**

గ్లోబల్ లీడింగ్ టెక్నాలజీ కంపెనీగా వివో సెప్టెంబర్ ఫిఫా వరల్డ్ కప్ ఖతార్ 2022 టిఎం స్మార్ట్‌ఫోన్ పరిశ్రమలో అధికారిక స్మార్ట్‌ఫోన్ అండ్ ఏకైక అధికారిక స్పాన్సర్ అని సగర్వంగా ప్రకటించింది. ఇప్పుడు ఈ ప్రపంచంలో అత్యధికంగా వీక్షిం చబడే క్రీడా ఈవెంట్ ప్రారంభం కావాడానికి కొన్ని వారాలు మాత్రమే ఉంది. నవంబర్ 20న ప్రారంభమైయ్యే ఫిఫా వరల్డ్ కప్ ఖతార్‌లో 64 మ్యాచ్‌లలో 32 అంతర్జాతీయ జట్లు పాల్గొంటాయి.



మార్కెట్ యార్డులో దుకాణ సముదాయాల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి**

**నర్సాపూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి గాను రైతులకు పెద్దపీట వేస్తుందని అదేవిదంగా రైతుల పక్షపాతిగా రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు.శనివారం నర్సాపూర్ వెల్దూర్థి ప్రధాన రోడ్డులో గల మార్కెట్ యార్డు వద్ద మార్కెట్ యార్డు నిధులు 81 లక్షలతో నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డు దుకాణ సముదాయాలను రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయఅశోక్‌గౌడ్‌ల తో కలిసి ప్రారంబించారు. ఈసందర్భంగ ఏర్పాటు చేసిన సమవేశానికి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ అధ్యక్షతనలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రైతుల పక్షపాతిగా నిలిచాడన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ గతంలో నర్సాపూర్ మార్కెట్ యార్డు స్థలం వివాదంలో ఉండగా ఆ స్థలం కొసం ఎంతగానో కృషి చేశానని ఆ కృషి ఫలితమే ప్రస్తుతం ఇటువంటి మార్కెట్ యార్డు స్థలాన్ని ఎంపిక చేయగా ఈమార్కెట్ యార్డు నిర్మాణం జరిగిందన్నారు . ఈ మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కృషితో రెండు పర్యాయాల సమయంలో దుకాణా సముదాయాలను నిర్మించడం అభినందనీయమని అన్నారు ఈ దుకాణాల సముదాయంతో నర్సాపూర్ మార్కెట్ కమిటీకి మరింత ఆదాయం చేకూరుతుందని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ లతో పాటు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మార్కెట్ యార్డు కార్యదర్శి ఐశ్వర్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హాబీబ్‌ఖాన్,ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు రమేశ్‌నాయక్, చిలిపిచెడ్ ఎంపిపి వినోదదుర్గారెడ్డి,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, మార్కెట్ కమిటీ డైరక్టర్ లు జ్ఞానేశ్వర్, సాగర్, నర్సింహ్మారెడ్డి, సూరారం నర్సింలు, నాగేశ్, సర్పంచ్‌లు సేనాధిపతి, బుర్రసురేశ్‌గౌడ్, లింగాపూర్ అశోక్,నాయకులు నారాయణపూర్ అబుబాయ్, మూసాపేట నడిపి రవి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగాసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**నిజాంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మెగాసిటీ హాస్పిటల్ మేడ్చల్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో గర్భిణీ స్త్రీలకు గర్భసంచి సమస్యలు, పిల్లలు కాకుండా ఆపరేషన్, జనరల్ సర్జరీ, వరిబీజం, బీజకుంటూ, అపెండెక్స్, చెవి, ముక్కు, గొంతు, కంటివైద్యం, చర్మవ్యాధులు ఇతరత్ర వ్యాధులు బీపీ, షుగర్ వ్యాధులపై ఉచితంగా టెస్టులు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఆపరేషన్ చికిత్స అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత, కార్యదర్శి ప్రేమలత, డాక్టర్ల బృందం, ఆశావర్కర్లు సంతోష, రేణుక, నాయకులు రాజు, ఎల్లం యాదవ్, గ్రామస్థులు తదతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి

**కొండపాక, నవంబర్ 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుద్దెడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ శనివారం సందర్శించారు. అయా పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు గురువులతో పాటు విద్యార్థుల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. విద్యార్థులకు ఇంటి వద్ద చదువు తప్ప ఇతర పనులు చెపొద్దన్నారు. భవిష్యత్‌లో బాగా చదివి బంగారు బాటలు వేసుకునే కుటుంబానికే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. పిల్లలను క్రమ శిక్షణతో పెంచాలన్నారు. ప్రతి పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాంరెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ అరేపల్లి మహాదేవ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా కలశాల ఊరేగింపు



కలశాల ఊరేగింపు దృశ్యం

**సదాశివపేట, నవంబర్ 19, ప్రభాతవార్త:**

పట్టణంలోని అయ్యప్ప ఆలయ 25వ వార్షికోత్సవాలలో భాగంగా శనివారం అయ్యప్ప సేవా సమితి పెద్దలు గోనె శంకర్ అధ్వర్యంలో ఒకవేయి 108 సామూహిక కలశాల ఊరేగింపును స్థానిన సంగమేశ్వర ఆలయం నుండి డప్పు వాయిద్యాలు మేళ తాళాలతో భజన కీర్తనల మద్య ఊరేగింపును ఆలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు సుధాకర్, పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింతగోపాల్, చెన్నాకర్, నాయుడు, దత్తు, రవీందర్, సతీష్ గురుస్వాముల అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.

## సిసిరోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన



సిసిరోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మినగర్, సాయి కాలనీ, మాధవపురి హిల్స్, ఆర్టీసి కాలనీ, హెచ్ఎంటి కాలనీ, వేదిరి వాని నగర్ కాలనీలలో 4కోట్ల 10లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసిరోడ్ల నిర్మాణ పనులకు శనివారం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డిలు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, వార్డ కౌన్సిలర్లు బాలమణి బాలరాజు, కొల్లూరి మల్లేష్, అనిరుద్‌రెడ్డి, మహాదేవరెడ్డి, రాజేశ్వరి, కల్పన ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో మెదడు ఆపరేషన్ విజయవంతం

**నర్సాపూర్,,నవంబర్ 19 .ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని పద్మజ ఆసుపత్రిలో మెదడుకు సంబందించిన ఆపరేషన్ విజయవంతమయ్యింది, శివ్వంపేట మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన సిహెచ్ యాదగిరి కి పక్షవాతం వచ్చింది. దీంతో నర్సాపూర్‌లోని పద్మజ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకురాగా ఇక్కడి డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఆతని మెదడులో రక్తం గడ్డ కట్టిందని నిర్ధారించారు వెంటనే మెదడుకు సంబంందించిన ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించారు. ఇందుకు పేషెంట్ యాదగిరి కుటంభ సభ్యులు ఒప్పుకోగా దీనికి ఆవసరమైన ఆపరేసన్ ( రైట్ ఎఫ్ టి పి డికం ఫైసడ్ కెరియటమీ) అనే ఆపరేషన్ చేయాలని డాక్టర్ శివానంద్, డాక్టర్ సురేశ్ లు తక్కువ ఖర్చుతో మెదడుకు ఆపరేషన్ చేశారు. కాగా ఈ ఆపరేషన్ విజయవంతం కావడంతో పేషెంట్ కుటుంభ సబ్యుల ఆనందానికి అవధులులేవు ఈ సందర్బంగా ఈ ఆసుపత్రి డాక్టర్లకు వారు కృతజ్ఞతులు తెలిపారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన ఎంపిపి

**అక్కన్నపేట,నవంబరు19,ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలంలోని రేగొండ గ్రామంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం రోజున జడ్పి కోట కింద మంజూరైన హైమాస్ లైట్లను స్థానిక ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్, హుస్నాబాద్ మార్కెట్ చైర్మెన్ కాసర్ల అశోక్‌బాబు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు,సర్పంచ్ నిర్మల,రామవరం ఎంపిటిసి లింగాల శ్రీనివాస్,టిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురంపల్లి పర్శరాం,మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల సంపత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఇంటిపై దాడిని ఖండించిన బిజెపి నాయకులు

**కొండపాక/బెజ్జంకి, నవంబర్ 19, ప్రభాతవార్త :**

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాలు చేసిన దాడిని కొండపాక మండల బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. పార్టీ మండల అధ్యక్షులు మన్నెం శశిధర్‌రెడ్డి, మండల ఇంచార్జి అరుణరెడ్డి అధ్వర్యంలో శనివారం వెలికట్ట ఎక్స్ రోడ్డుపైన ధర్నా నిర్వహించి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్‌కు, సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ కవితకు వ్యతిరేకంగా బిజెపికి అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. సమాచారం అందుకున్నత్రీ టౌన్ పోలీసులు అందోళన కారుల వద్దకు చేరుకొని కుకునూర్‌పల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిపై 151 సెక్షన్ కింద కేసు నమోదు చేసి స్వంత పూచికతతో విడుదల చేశారు. ఎంపి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే టిఆర్ఎస్ నాయకులు ఎవరు రోడ్డు మీద తిరగరని హెచ్చరించారు. పార్టీ నాయకులు రామస్వామి, సత్యం, లింంగౌడ్, కృష్ణ, స్వామి, నాగచరణ్‌గౌడ్, పాండు, ప్రవీణ్‌గౌడ్, రమేష్, కిష్టాగౌడ్, శంభయ్య, రమేష్, వరుణ్‌తేజ, నరేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

**బెజ్జంకిలో..**

రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ గుండా రాజకీయాలకు తెరలేపిందని దానికి నిదర్శనమే శుక్రవారం హైదారాబాద్‌లో ఎంపి అరవింద్ ఇంటిపై దాడికి పాల్పడడమేనని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దోనె అశోక్ అన్నారు. ఎంపి అరవింద్ ఇంటీపై దాడికి నిరసనగా శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అయన అధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో పలు సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా టిఆర్ఎస్ పార్టీ నాయకులు అడిగిన వారిపై భౌతికదాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఎంపి అరవింద్ ఇంటిపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. టిఆర్ఎస్ నాయకులు మరో సారి బిజెపి నాయకుల ఇండ్లపై దాడులకు దిగితే చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, మహేందర్, రాజు, శ్రీనివాస్, వెంకటేశం, సాగర్‌యాదవ్, శివసాయి, సంపత్, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ దుకాణాల సముదాయాలు ప్రారంభం

**నర్సాపూర్,,నవంబర్ 19 .ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని నర్సాపూర్ వెల్దూర్థి ప్రధాన రోడ్డులోగల నర్సాపూర్ మార్కెట్ యార్డు వద్ద ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయఅశోక్‌గౌడ్ అధ్వర్యంలో నూతనంగా మార్కెట్ యార్డు నిధులు 81 లక్షలతో నిర్మించిన మార్కెట్ కమిటీ దుకాణ సముదాయాలను శనివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితాలక్ష్మారెడ్డి , మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయఅశోక్‌గౌడ్ ల చే ప్రారంబించడం జరిగింది. ఈమేరకు పూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రాలు చదువగా ప్రత్యేక పూజలు చేసి ఈ మార్కెట్ కమిటీ దుకాణ సముదాయాలను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలోనర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనసూయ అశోక్‌గౌడ్ లతో పాటు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మార్కెట్ యార్డు కార్యదర్శి ఐశ్వర్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హాబీబ్‌ఖాన్,ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు రమేశ్‌నాయక్, చిలిపిచెడ్ ఎంపిపి వినోదదుర్గారెడ్డి,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, మార్కెట్ కమిటీ డైరక్టర్ లు జ్ఞానేశ్వర్, సాగర్, నర్సింహ్మారెడ్డి, సూరారం నర్సింలు, నాగేశ్, సర్పంచ్‌లు సేనాధిపతి, బుర్రసురేశ్‌గౌడ్, లింగాపూర్ అశోక్,నాయకులు నారాయణపూర్ అబుబాయ్, మూసాపేట నడిపి రవి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar Branch Hyderabad, is dealing with financing business in the course of business **Sri. NAKKIRTHA SATHYANARAYANA S/o Sri. NAKKIRTHA BALAIAH,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.

**SCHEDULE OF THE PROPERTY**

All that the part and parcel House Bearing No.5-37/1 (Western Part), plinth area 536-5 Square Feet Ground Floor and 536-5 Square Feet First Floor or 51-5 Square Yards and total with open place 111-11 Square Yards (out of 222-22 Square Yards) on Plot Nos.3 & 6 in Survey No.482/^B, Situated at Kothur Village, Mulugu Mandal, Siddipet District under Kothur Grampanchayat and Bounded by: North: House of Nakkirtha Narsimlu, South: House of Bikshapathi, East: 12'-0" Wide Road, West: 60'-0' Wide Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
**Advocate**
HIG-II, Block No.8, Flat No.5, Baghlingampally, Hyderabad-500044, Email: Nagasri_valli@yahoo.co.in Mobile: **9395375845**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar Branch Hyderabad, is dealing with financing business in the course of business **Smt. SARA SHANTHA W/o Sri. SARA CHANDRAMOULI,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Pantile Building Bearing Door No.2-1/2-83, (Assessment No. 32065300050) admeasuring 190-00 Square Yards or equivalent to 158-83 Square Meters, plinth area 100 Square Feet ACC sheets, 10 years old, situated at Karakpatla Village, Markook Mandal, Siddipet District and Bounded by: North: House of Mohammad Yousuf, South: C.C. Road and Open Place of Sara Narsimulu, East: House of Garla Mallesham and West: House of Sara Srinu, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
**Advocate**
HIG-II, Block No.8, Flat No.5, Baghlingampally, Hyderabad-500044, Email: Nagasri_valli@yahoo.co.in Mobile: **9395375845**

## ఏడు పదుల వయసులో ఎస్ఎస్సి ఉత్తీర్ణత

**-చదువుకు వయసుతో సంబంధం లేదని నిరూపణ**

**ఝరాసంగం, నవంబరు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ విభాగంలో 7 పదుల వయసులో (70 సంవత్సరాల యవసులో) గాల్‌రెడ్డి ఎస్ఎస్సి ఉత్తీర్ణత ధృవపత్రాన్ని అందుకుని ఆదర్శంగా నిలుచున్నాడు. మండలంలోని కొల్లూర్ గ్రామానికి చెందిన రైతు గాల్‌రెడ్డి ఓపెన్ స్కూల్‌లో 10లో పాసయ్యాడు. గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసేందుకు 10 పాస్ కావాలని ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించడంతో పట్టుదలతో గాల్‌రెడ్డి చదువును అభ్యసించి పాసయ్యాడు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోచయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రాంచందర్ భీంవంశీ, విష్ణువర్ధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బసప్ప, ప్రకాశ్, నాగన్న, వెంకట్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ ఇంచార్జ వెంకట్‌రెడ్డి తధితరులు గాల్‌రెడ్డికి ఉత్తీర్ణత ధృవ పత్రం అందచేసి అభినందించి పూలమాల, శాలువతో సత్కరించారు.

## మనూర్‌లో విద్యార్థుల ర్యాలీ



ఎల్గోయిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థుల దృశ్యం

**మనూర్, నవంబరు19, ప్రభాతవార్త:** ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ఎల్గోయి గ్రామంలో శనివారం పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు పాటిలన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాల్సిన అవసరం ఉంటుందని, అందుకు ప్రతి ఇంట్లో మరుగుడ్డిని నిర్మించుకోవాలని సూచించారు. ఇంట్లోని చెత్తను తడి, పొడిగా వేరు వేరు చేసి ఇంటి ముందుకు వచ్చే ట్రాక్టర్‌లో వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్, గ్రామస్థులు గుండప్ప, సంజిద్‌మియా, లతీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు సాయి, కృష్ణ, దేవీసింగ్, నరేష్, రోహిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దారూర్ జాతరలో జడ్పీటిసి స్వప్న

**న్యాల్‌కల్, నవంబరు 19, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దారూర్ మండల కేంద్రం పరిధిలో కొనసాగుతున్న జాతరలో జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్ మండల నాయకులతో కలిసి జాతలో పాల్గొన్నారు. క్రైస్తవులు అత్యంగా భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకునే దారూర్ జాతరలో ఈ మారు 100వ జాతరగా నిర్వహించారు. జారతలో జడ్పీటిసి స్వప్న, టిఆర్ఎస్ నాయకులు బోడ భాస్కర్, సర్పంచ్‌లు విజయ్, తిమతి, రాజు, నాయకులు స్వామిదాస్, జైరాజ్, రామ్‌చందర్, జాన్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మల్లిలో సప్తహా భజన

**న్యాల్‌కల్, నవంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని మల్లి గ్రామ శివారులోని శ్రీ నవనాథ్ సిద్దలింగేశ్వర ఆలయంలో ఈ నెల 20వ తారీఖు నుంచి సప్తహా భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి బాధ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 20వ తారీఖు నుంచి 27వ తేదీ వరకు భజన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఆలయానికి చేరుకునే భక్తులకు ఇబ్బందులు కలగుకుండా రోడ్డు సౌకర్యంతో పాటు ఇతర కార్యక్రమాలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు భజన కార్యక్రమాలు కొనసాగినన్ని రోజులు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నెల 26న కర్ణాటకలోని బీదర్ పట్టణంలోని శివయోగి సూపర్ స్పెషాలిటీ సౌజన్యంలోఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. సప్తహా భజన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీర్వచనాలు అందుకోవాలని కమిటి బాధ్యులు పేర్కొన్నారు.

## ముక్తాపూర్‌లో విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, గ్రామస్థుల దృశ్యం

**నాగల్‌గిద్ద, నవంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో శనివారం విద్యార్థులు, గ్రామస్థులు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉండాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగనాథ్, సురేష్, కృష్ణ, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తండాలో భూ సేకరణ సర్వే

**నాగల్‌గిద్ద, నవంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని షామానాయక్ తండాలో శనివారం బీడు భూముల సశ్యశామలం కోసం భూసేకరణ సర్వే పనులకు శ్రీకారం చుట్టారు. తండా శివారులో చెరువు నిర్మాణానికి సైతం సర్వే చేపట్టారు.

## మండలంలో ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం



మల్గిలో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామస్థుల దృశ్యం

**న్యాల్‌కల్, నవంబరు 19, ప్రభాతవార్త:** ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం గ్రామస్థులు జరుపుకున్నారు. మండలంలోని రాఘవాపూర్, చినిగేపల్లి, హుమ్నాపూర్, హుసెళ్లి, అత్నూర్ గ్రామాల్లో కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో విద్యార్థులు, గ్రామస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, పరిసరాల పరిశ్రుభ్రపై అవగాహన కల్పించారు. మల్గి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరుతియాదవ్, ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, పంచాయితీ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్స్ ఫార్మ్‌తో డెయిరీ ఫార్మింగ్‌ను ఆస్వాధించిన చిన్నారులు

తెలంగాణ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుప్రసిద్ధ డీ2సీ డెయిరీ బ్రాండ్ సిద్స్‌ఫార్మ్ చేవెళ్లలోని తమ ఫార్మ్ వద్ద చిన్నారులకు డెయిరీ ఫార్మింగ్ పట్ల ఓ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. దాదాపు 70 మంది చిన్నారులు ఈ కార్యక్రమం లో పాలుపంచుకోవడంతోపాటు డెయిరీ ఫార్మింగ్‌లో కీలకాంశాలను గురించి తెలుసుకున్నారు. మొట్టమొదటిసారిగా డెయిరీ ఫార్మ్‌కు వచ్చిన చిన్నారులు పూర్తి ఉత్సహం, ఆసక్తితో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. సిద్స్‌ఫార్మ్ పౌండర్ డాక్టర్ కిశోర్ ఇందుకూరి వ్యక్తిగతంగా ఈ చిన్నారులను కలుసు కోవడం తోపాటు క్యాంపస్ మొత్తం చూపించి డెయిరీ ఫార్మింగ్ లో ఉన్నలాభనష్టాలను గురించి వివరించారు.



రైతులకు సూచనలు చేస్తున్న ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ కళ్యాణ్

## బ్యాంకుల తోడ్పాటుతో రైతులు ఆర్థికంగా స్థిరపడాలి

**ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ కళ్యాణ్**

**జహీరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రైతులు ఆర్థికంగా స్థిరపడేందుకు బ్యాంక్ తోడ్పాటు తీసుకోవాలని ఎస్‌బిఐ రీజినల్ మేనేజరన జి కళ్యాణ్ సూచించారు. శుక్రవారం సాయంత్రం సాయంకాల సమావేశంలో భాగంగా మండలంలోని ఎస్‌బిఐ దత్తత గ్రామమైన రాయిపల్లి(డి) గ్రామంలో రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ రైతులు బ్యాంకులు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు పెద్ద మొత్తంలో రుణాలను అందచేస్తున్నట్లు గుర్తు చేశారు. పంట రుణాలు, వ్యవసాయ పరికరాల రుణాలు, కోల్డ్ స్టోరేజ్, చదువు కునేందుకు, బంగారంపై, ముద్ర లోన్,పిఎంఎస్‌వై, వ్యక్తిగత, హౌజింగ్ లాంటి రుణాలను అందిస్తున్నామని, ప్రజలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో జహీరాబాద్ ఎస్ఐబి చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కిశోర్, మాజీ జడ్పీటిసి సభ్యులు ఏసురత్నం, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## మేదపల్లిలో స్వచ్ఛ సర్వేక్షణ



మేదపల్లిలో స్వచ్ఛ సర్వేక్షణలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజల దృశ్యం

**ఝరాసంగం, నవంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని మేదపల్లి గ్రామంలో శనివారం స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్ మాట్లాడుతూ వ్యక్తి పరిశుభ్రతతో పాటు గ్రామం పరిశ్రుభ్రంగా ఉంటే అందరు ఆరోగ్యంగా ఉందే అవకాశాలు ఉంటాయన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన సరికాదన్నారు. గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, పంచాయితీ కార్యదర్శి కాంచన, పాఠశాల ఉపాధ్యాయులు బల్శెట్టి నిర్మల, అంగన్‌వాడి కార్యకర్త మహన్తమ్మ, ఆశా వర్కర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ

**కంది, నవంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణ్, కలివేముల గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిపిఎం జయశ్రీరాజ్ శనివారం ఆకస్మికంగా తనఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసే వివరాలను, వాటికిసంబంధించిన లావాదేవీల రికార్డులను ఏపిఎం సమతను వివరాలు అడగితెలుసుకున్నారు. వడ్ల బస్తాల తూకం, ధాన్యంలో తేమ శాతం తనిఖీ చేశారు రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రాల నిర్వాహఖులకు సూచించారు. కార్యక్రమంలో సిసి స్వన్న, విఓఏలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉట్పల్లిలో అఖండ హరినామ సప్తహా

**నాగల్‌గిద్ద, నవంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని ఉట్పల్లిలో శనివారం అఖండ హరినామ సప్తహా కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో అంగరంగా వైభవంగా ప్రారంభించారు. అటహా సంఘం వారి కర్‌భజన సభ్యులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానిఇక కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ హాజరై భక్తులకు ప్రవచనాలు, కీర్తనలు వినిపించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో స్క్రాప్ దొంగలు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 19, ప్రభాతవార్త:** సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణా పరిధిలో స్క్రాప్ మెటీరియల్‌ను దొంగతనం చేసుప్తున్న హైద్రాబాద్, బోలాక్‌పూర్‌లకు చెందిన నలుగురు యవ్వకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సిఐ శివలింగం కథనం ప్రకారం... ఫరీద్, గౌష్, ముజీబ్, అబ్దుల్ కరీమ్‌లు స్క్రాప్‌ను దొంగతనం చేస్తూ జల్సాలు చేస్తున్న వారికి అదుపులోకి తీసుకుని వారి నుంచి 2లక్షల రూపాయలు విలువ చేసే సెంట్రింగ్ ఐరన్ రాడ్‌లు, 2వందల పపులను రికవరీ చేశామన్నారు. నింధితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శివలింగం వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ మహేష్, పర్వేజ్, సిబ్బంది రాజేందర్, రమేష్‌లను డిఎస్‌పి అభినందించారు.



స్క్రాప్‌ను దొంగిలించిన యువకులను అదుపులోకి తీసుకున్న దృశ్యం



పటాన్‌చెరువులో కళ్యాణ మండప నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## అన్ని వర్గాలకు సమాజిక భవనాలు

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరువు, నవంబరు 19, ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గోకుల్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న యాదవ సంఘం కళ్యాణ మండపాన్ని భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. అన్ని కులాల్లోని నిరుపేదలు తమ ఇంట్లో జరిగే పెళ్లిలను సజావుగా, అందరి సమక్షంలో జరుపుకునేందుకు కళ్యాణ మండపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరువు కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, టిఆర్ఎసన పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మాజీ కార్పోరేటర్ శంకర్ యాదవ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీసీటీవీలతో ఏన్నో ప్రయోజనాలు

**-రెస్టారెంట్ నిర్వాహకులో ఇన్స్‌పెక్టర్**



సిసిటీవీలు ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచనలు చేస్తున్న ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌రెడ్డి

**సంగారెడ్డి టౌన్, నవంబరు 19, ప్రభాతవార్త:** తమ రెస్టారెంట్‌లలో సీసీటీవీలను ఏర్పాటు చేసుకోవాలని రెస్టారెంట్ నిర్వాహకులకు సంగారెడ్డి పట్టణ ఇన్స్‌పెక్టర్ శ్రీదర్‌రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పట్టణంలోని రెస్టారెంట్ నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్స్‌పెక్టర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సీసీ టీవీల ఏర్పాటుతో కలిసి ప్రయోజనాలపై వివరించారు. ప్రతి రెస్టారెంట్లఓ సీసీటీవీ ఏర్పాటు చేసుకోవాలని శ్రీధర్‌రెడ్డి అవగాహన కల్పించారు. రెస్టారెంట్‌ల ముందర వాహనాలను పార్కు చేసి ప్రజలకు ఇబ్బందులు కల్గించవద్దన్నారు. అర్ధరాత్రి వరకు రెస్టారెంట్‌ను నడపొద్దన్నారు. నిబంధనలు అనుగుణంగా రెస్టారెంట్‌లు నడుపుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు.

## హత్నూరలో స్వచ్ఛత ర్యాలీ



హత్నూర ర్యాలీలో పాల్గొన్న నాయకులు,స్థానికులు

**హత్నూర నవంబరు 19 ,ప్రభాతవార్త:** ప్రపంచ మరుగుదోడ్ల దినోత్స వాన్న పురస్కరించుకోని హత్నూరలోని ప్రభుత్వ ఉన్నతపాఠవాల విద్యా ర్థినిల ఆద్యర్యంలో శనివారం హత్నూరలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీదులగుండా నిర్వహించారు.కార్యాక్రమంలో స్థానిక సర్పంచ్ వీరస్వామీగౌడ్, ఉపసర్పంచ్ సత్యవతి,వార్డుసభ్యులు ఆసీఫ్, యశోదా, రవి, నర్సింలు,కార్యాదర్శి మహేష్ భగవత్, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థినిలు, నాయకులు రాములు, ఆశయ్య,కిష్టయ్య, రాములు, శ్రీనివాస్, అఫ్జల్, ఇస్మాయిల్ పి.యాదగిరి, పి. శంకర్, జహీర్, మల్లేశం, రాములు, యాదగిరి, బి.కిష్టయ్య లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో దాడులు సరికావు

**పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్**

**సిద్దిపేట రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఇతర వ్యక్తులపై దాడులు చేయడం సరికాదని పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సొప్పదండి చంద్రశేఖర్ అన్నారు. శనివారం అయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ కక్ష్యలు ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప భౌతిక ఇతర దాడులకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. టిఅర్ఎస్, బిజెపి నాయకుల వ్యవహారశైలి చూసి ప్రజలు అసహించుకుంటున్నారని తెలిపారు. పార్టీ లేవైనా హింసాత్మక చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. రాజకీయ నాయకులపై జరుగుతున్న దాడులను ప్రజాస్వామ్యవాదులు, పార్టీల నాయకులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. పార్టీల అధినేతలు సైతం హింసాత్మక రాజకీయాల పట్ల కఠినంగా వ్యవహారించాల్సి అవసరం ఉందని అయన అభిప్రాయపడ్డారు.

# ఇందిరాగాంధీ సేవలు మరవలేనివి

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు**

**సిద్దిపేట రూరల్/కొహేడ, నవంబర్ 19, ప్రభాతవార్త:**

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అమె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇమామ్(అత్తు) మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఉమ్మడి మెదక్ నుంచి ఎంపిగా పోటీ చేసి ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేసిందన్నారు. ప్రాణ త్యాగాలకు వెనుకాడకుండా అమె చేసిన స ంస్కరణలు దేశంలోని అన్ని వర్గాలకు ఎంతో మేలు చేశాయన్నారు. రాహుల్‌గాంధీ దేశానికి సేవ చేసే క్రమంలో అయన చేపట్టిన భారత్ జోడ్ యాత్రకు అన్ని రాష్ట్రాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇందిరాగాంధీ అడుగుజాడల్లో నడుచుకుంటూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. రాష్ట్ర నాయకులు దరిపల్లి చంద్రం, డిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మల యాదగిరి తదితరులు మాట్లా డారు. కార్యక్రమంలో గిరికొండల్‌రెడ్డి, ముద్దం లక్ష్మీ, సతీష్, కలిమొద్దీన్, దాస అంజయ్య, పద్మా, మమతారెడ్డి, స్వప్న, అతిక్ రాజు వీర్, అజ్జు యాదవ్, రమేష్,మజార్ మాలిక్, మధు, ఫయాజ్, బిక్షపతి,అనిల్, నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..**

భారత ఉక్కు మహిళ, దేశ మొట్ట మొదటి మహిళ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలను యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తాలో అమె విగ్రహానికి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పూజల గోపికృష్ణ పూలమాలలు వేసి



మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూజల గోపికృష్ణ మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి పేదలకు చేసిన సేవలు మరవలేనివన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వాహబ్, మున్నా, అజ్మత్, రమేష్, సాదుల పవన్‌కుమార్, సలీమ్, శివకుమార్, అజ్జు యాదవ్, రమేష్, అంజి, అజాయ్ తదితరులు పాల్గొన్నారు.

**కొహేడలో..**

కొహేడ మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో భారత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమె దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, శెట్టి సుధాకర్, భీంరెడ్డి తిరుపతిరెడ్డి, పద్మారెడ్డి,దూలం శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అవుల మహేందర్, చింతకింది శంకర్, అబ్దుల్ రఫీ, సుధాకర్, సంపత్‌రెడ్డి, చంద్రారెడ్డి, రాజు, లింగారెడ్డి, చిట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న పద్మావతి

## బాలల రక్షణపై అవగాహన సదస్సు

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 19,ప్రభాతవార్త:** బాలల వారోత్సవాలలో భాగంగా శనివారం సంగారెడ్డిలోని బాలరక్ష భవన్‌లో బాలల అబ్యూస్ పై లైవ్ డిపార్టుమెంట్స్‌తో అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు.కార్యామానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు కార్యాక్రమం ముఖ్యఉద్యోశాలను వివరించారు. ఈకార్యాక్రమంలో డిడబ్ల్యూఓ పద్మావతి, ఎస్ఐ బాలస్వామీ, డిసిపిఓ రత్నం,సిడబ్యూసి మెంబర్ విష్ణువర్ధన్, సఖీ ఇంచార్చి కల్పన, భరోసా కో ఆర్డీనేటర్ దేవలక్ష్మి మెడ్వాన్ ఎన్‌జిఓ డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డి, కో ఆర్డీనేటర్ ముహజీబ్ తదితరులు పాల్గోన్నారు.

## సంగారెడ్డిలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



ఇందిరగాంధీ విగ్రహనికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 19,ప్రభాతవార్త:** మాజీ ప్రదాని ఇందిర గాంధీ జయంతిని శనివారం సంగారెడ్డిలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఆధ్యర్యంలో నిర్వహించారు, ఇందులో భాగంగా సంగారెడ్డిలోని ఇందిర గాంధీ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఆధ్యక్షురాలు నిర్మాలజగ్గారెడ్డి ఆధ్యర్యంలో నాయకులు,కార్యాకర్తలు పాల్గోని ఇందిరగాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈసందర్బంగా నిర్మాలజగ్గారెడ్డి మాట్లాడుతూ ఇందిరగాంధీ దేశానికి చేసిన,సేవలు అబివృద్ది పనుల గురించి అమే గోప్పతనం గురించి వివరించారు. కార్యాక్రమంలో నాయకులు అనంతకిషన్ తోపాజి, జార్జీ తదితరులు పాల్గోన్నారు.

## గృహకార్మికుల హక్కుల సాధనపై అవగాహన



సమవేశంలో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 19,ప్రభాతవార్త:** సంగారెడ్డి మున్సిపాలిటి పరిధిలో ఇళ్ళలో పనిచేస్తున్న గృహకార్మీకుల డిమాండ్లను ఆములు పరచాలని శనివారం జరిగిన ఆసంఘం సమావేశంలో సభ్యులు డిమాండ్‌చేశారు. సంగారెడ్డిలోని మెడ్వాన్ కార్యాలయంలో డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి ఆధ్యర్యంలో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈసంర్బంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళలో పనిచేస్తున్న ఒకవెయ్యి మందిని గుర్తించి వారిని యూనియన్‌లో చేర్చడం జరిగిందని అన్నారు.వారి హక్కులు, వారి రక్షణతో పాటు ప్రభుత్వ సహయం కొరకు కార్యాకలాపాలు నిర్వహించడంతో పాటు వారిని చైతన్యపరచడం జరుగుతుందని అన్నారు.సమవేశంలో సంఘం నాయకురాళ్ళు రాధ,నస్రీన్‌బేగం తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా మహిళాడిగ్రీ కళాశాల ఆవిర్భావ దినోత్సవం

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 19,ప్రభాతవార్త:** సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీకాళాశాల 41ఆవిర్భావ వార్షికోత్సవాన్ని శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు.కళాశాలలో నిర్వహించిన కార్యామంలో ప్రిన్సిపల్ హుమేరా సయిద్ మాట్లాడుతూ కళాశాల ఆవిర్భావం నుండి సాధించిన అబివృద్ది గురించి వివరించారు.ఈసందర్బంగా నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యాక్రమంలో ప్రిన్సిపల్‌తో పాటు సినియర్‌ఆద్యాపకులు ఆశోక్, భోధనా సిబ్బంది, భోధనేతర సిబ్బంది, విధ్యార్థీనిలు పాల్గోన్నారు.

## డిజిటల్ కరెన్సీ అంశంపై మేధోమదనం

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 19,ప్రభాతవార్త:** సంగారెడ్డిలోని తారడిగ్రీ కళాశాలలో ఆర్థశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో శనివారం డిజిటల్ కరెన్సీ అనే అంశంపై మేధోమదనం కార్యామాన్ని నిర్వహించారు. పూర్వకాలం నుండి ఇప్పటి వరకు కరెన్సిలో వచ్చిన మార్పుల గురించి వివరించారు. నవంబరు నెల నుండి ఎస్‌బిఐతో పాటు ఇతరు బ్యాంకులు రూపిని ఆమలులోని తెస్తున్నన విషయాన్ని వివరించారు.కార్యాక్రమంలో ప్రిన్సిపల్ ప్రవీణా, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశం, ఆర్థశాస్త్రం ఆధ్యాపకులు జగదీశ్వర్, విధ్యార్థీని,విధ్యార్థులు పాల్గోన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



కళాశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన

**హత్నూర నవంబరు 19 ,ప్రభాతవార్త:** హత్నూరలోని ప్రభుత్వం గురుకుల అంబేద్కర్ జూనియర్‌కళాశాలలో శనవారం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. కళాశాల ప్రన్సిపల్ వివేకానంధా ఆధ్యర్యంలో జరిగిన కార్యాక్రమంలో అంబేద్కర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు.ఈసందర్బంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రధర్శనను ప్రిన్సిపల్ ప్రరంభించారు.కార్యాక్రమంలో కళాశాల ఆధ్యాపకులు, సిబ్బంది,విధ్యార్థులు పాల్గోన్నారు.

**క్యాట్ పరీక్షకు బైజూస్ పది రోజుల ప్రణాళిక**

భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పరీక్షల్లో క్యాట్ పరీక్ష కూడా ఒకటి. దీనికోసం అభ్యర్థులు విపరీతంగా కష్టపడుతుం టారు. కాని ఫైనల్‌గా పది రోజుల ముందు ఎగ్జామ్ హాల్లో చిన్న చిన్న తప్పులు చేసి అద్భుతమైన అవకాశాలను మిస్ చేసుకుంటారు. అలాంటి వారికోసం భారత దేశంలో నెంబర్వన్ లెర్నింగ్ యూప్‌గా గుర్తింపుతెచ్చుకున్న బైజూస్ అద్భుతమైన పది రోజుల ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఇంకా చెప్పాలంటే క్యాట్ 2022 పరీ క్షకు ఇంకొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. అందువల్ల విద్యార్థులు ఖచ్చితంగా గుర్తుంచుకోవలసిన కొన్నిచిట్కాలను బైజూస్ అందిస్తుంది. వాటిని ఒక్కసారి గమనిస్తే పరీక్షహాల్లోకి ప్రవేశించే ముందు క్యాట్ ఎల్లప్పుడు ఒకే నైపుణ్యం సెట్లలను అందిస్తుంది. అందులోనూ 80శాతం పేపర్ మనం చదివిన సబ్జెక్ట్ నుంచే వస్తుందని గుర్తుంచుకోవాలి.